# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 04 నవంబరు, 2025 పేజీలు : 08


## గ్రామీణ స్థాయిలో ఆర్థిక విద్యను బలపరిచాలి




7 లో

## పంచాయతీ ఎన్నికలపై
# పంచాయితీ ఎప్పుడు తెగేనూ!



హైకోర్టు తీర్పుతో అభ్యర్థుల్లో ఆందోళన

ఆశాహహుల ఎదురు చూపులు

బీసీలకు 42 శాతం ఆవ్వాల్సిందే అంటున్న ప్రజలు

**ప్రజాపక్షం/గూడూరు:** పంచాయతీ ఎన్నికలు పంచాయితీ ఎప్పుడు తెగునో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.హైకోర్టు తీర్పుతో అభ్యర్థులు ఆగం కాగా ఆశామహులు ఎదురుచూపులతో రోజులు గడుస్తున్నాయి.బీసీలకు 42 శాతం ఇవ్వాల్సింది అంటూ ప్రజలు పట్టిన పట్టు వదలడం లేదు.వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలపై నోటిఫికేషన్ జారీ చేస్తు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి ముదుకెళ్లడంతో ఎన్నో రోజులుగా చూస్తున్నటివంటి బీసీ అభ్యర్థులు తమ తమ ప్రచారాల్లో మునిగిపోయారు. అయితే తెలంగాణ హైకోర్టు బీసీలకు 42 శాతం ఇచ్చే విషయంలో ఏమిదించి.స్థానిక ఎన్నికలకు బ్రేకు వేసింది. దీంతో పైనల్ అయిన అభ్యర్థులు డైలమాలో పడ్డారు.దీంతో ఎవరికైతే పార్టీల తరపున సీట్ రాకుండా ఉన్నారు వారిలో మళ్లీ సీటు వస్తుందేమో అన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. అయితే ప్రజలు మాత్రం బీసీలకు

తరువాయి 2లో



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ఖరీఫ్ వరిధాన్యం కొనుగోళ్లు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైనయని ..కొనుగోళ్ల ప్రారంభంలోనే అకాల వర్షాలతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో హుస్నాబాద్ నుండి జిల్లాలోని అన్ని రైస్‌మిల్లులో తడిచిన ధాన్యం పంపించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన మిల్లర్లకు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం సిద్దిపేట సమీకృత కలెక్టరేట్‌లో కలెక్టర్ హైమావతి మిల్లర్లతో సమీక్షించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి 17శాతం మాత్రమే తేమశాతం ఉన్న వరిధాన్యం రైస్‌మిల్లర్లకు పంపించినట్లు తెలిపారు. ఏలాంటి ఆలస్యం చేయకుండ ధాన్యం దించుకోవాలన్నారు. హమాలీల సమస్య రాకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీల సమస్యలు రాకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అన్ని రైస్ మిల్లులకు వెంటనే బ్యాంకు గ్యారంటీ ఇచ్చి సివిల్ సప్లయ్‌శాఖతో అగ్రిమెంట్ చేసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ ఈనెల 11వ తేదిలోగా పూర్తి చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఎం సివిల్ సప్లయ్ ప్రవీణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, శిక్షణ డిప్యూటి కలెక్టర్ భవ్య, మిల్లరు పాల్గొన్నారు.

**ప్రజావాణి సమస్యలు సత్వరం పరిష్కరించాలి: కలెక్టర్**

ప్రజావాణి సమస్యలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి ప్రజలు ఏంతో నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సంబధిత శాఖ అధికారులు ప్రజాసమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసందర్భంగా వివిధ సమస్యలపై 154 దరఖాస్తులను ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కొల్లూరు టు బిహెచ్‌కె కాలనీని
## ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాదాన్యమిస్తుంది మంత్రి పొగులేటి శ్రీనివాస్‌రెడ్డి

2 లో

# పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ

**ప్రజాపక్షం/ హనుమకొండ :** చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పాల్గొన్నారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ....122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు.జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల

తరువాయి 2లో

**రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి మత్స్యశాఖ పైజిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి**



# ప్రజావాణి సమస్యలకు పరిష్కారానికి చర్యలు

## కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 44 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు టు బిహెచ్‌కె కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం



**ప్రజాఫక్షం/సంగారెడ్డి :**కొల్లూరు కాలనీని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శవంతమైన కాలనీగా రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అద్యక్షతన కొల్లూరు టు బిహెచ్క్ కాలనీలో విఎస్‌టీ కంపెనీ పిఎస్ఆర్ నిధులు రూ. 8కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల ,డైనింగ్ హాల్ ,అంగన్వాడీ కేంద్రం నిర్మాణం పనులకు రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి ,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ , గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవన్యూ గృహనిర్మాణ శాఖ సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కొల్లూరు టు బిఎస్‌కే కాలనీ భవిష్యత్తులో ఎంతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన లక్ష మంది ప్రజలు టు బిహెచ్కె కాలనీలో నివాసం ఉండేందుకు వీలుగా కాలనీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు. కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణం క్రీడా మైదానం ఏర్పాటు కు త్వరలో చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రత్యేక కమ్యూనిటీలకు చెందిన కుటుంబాల చెందిన సుమారు లక్ష మంది ప్రజల కాలనీలో నివాసం ఉంటున్నారని కాలనీలో నివాసం ఉండే వారికి విద్య,వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందేలా చర్యలు తీసుకొనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. మీ ఇంటి ముంగిట్లోనే డాక్టర్లు వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. సంక్రాంతికి కాలనీలో ఆరు పడకల గదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంబించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హామి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ మాట్లాడుతూ తొందరపడి లబ్దిదారులు ఇల్లు అమ్ముకోవద్దని ,తొందరపడి లబ్దిదారులు తుక్కువ ధరకు తమ ఇండ్లను అమ్ముకోకుంటే భవిష్యతులో ఈ కాలనీ అబివృద్ధిచెందుతుందన్నారు. కాలనీలో ప్రభుత్వ పరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి వెనుకడుగు వేయడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ కాలనీ అభివృద్దికి ప్రతిష్ట ప్రణాళిక తో ముందుకు వెళ్తునామన్నారు. జిల్లా అదికారులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర మంత్రులు, సహకారంతో కాలనీ అభివృద్దికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కొల్తూరు టు బిఎస్ కే కాలనీ రూపు రేఖలే మారిపోతాయన్నారు. కార్పోరేట్ కంపెనీలు , అందించే సిఎస్ఆర్ నిదులు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి,రాష్ట్ర మంత్రులు సహకారంతో కాలనీలో ఆయా శాఖల పరంగా చేట్టాల్సిన అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలుకాలనీలో ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకున్నుట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు రెవెన్యూ అదికారులు, సంబందిత శాఖ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగాచేప పిల్లల పంపిణీ కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు.రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నా రు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పం పిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్ప త్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూ చించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామని స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చి చేపలు పంపిణి ప్రారంభానికి ఈ వారంలో ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు

# పంచాయితీ ఎన్నికలపై పంచాయతీ ఎప్పడు తెగేనూ!

(మొదటి పేజీ తరువాయి)

42 శాతం ఇచ్చే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని అంటున్నారు. అయితే తెలంగాణ హైకోర్టు నుండి చుక్కెదురుకున్న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించే పనిలో పడగా హైకోర్టు మాత్రం 50/ శాతం రిజర్వేషన్లు మించకుండా ఎన్నికలు నిర్వహించాలని తీర్పు ఇచ్చారు. దీంతో పాత రిజర్వేషన్ పద్దతినే ముందుకు సాగాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పాడింది

### హైకోర్టు స్టే పై అభ్యర్థులు ఆగమాగం

కాగా హైకోర్టు 42 శాతం బీసీలకు ఇచ్చే విషయంలో ముందుకు వెళ్లేది లేదనిస్టే విధించడంతో ఒక్కసారిగా పార్టీల తరపున సీటు వచ్చిందని సంతోషంలో ఉన్న అభ్యర్థులు గైలమాలో పడ్డారు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ పాత పద్దతిని పాటిస్తే తమ సీటు గల్లంతయితుందేయో అనే భయం వారిని వెంటాడుతుంది

### ఆశావహుల ఎదురు చూపులు

తెలంగాణ హైకోర్టు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చే విషయంలో స్టే విధించడంతో ఒక్కసారిగా బీసీ ఏతర నాయకలు అప్రమత్తమై మళ్ళీ సీట్లపై ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీంతో జిల్లాలో ఆశావాహుల సంఖ్య రోజుకి పెరుగుతుంది.అయితే హైకోర్టు మళ్ళీ పాత పద్దతిని అవలబిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాలి అనే తీర్పుతో ఏం చేస్తారు అనేది కొంత అభ్యర్థులలో గందరగోళం కొత్త వ్యక్తులలో ఆశలు రేకెత్తుతున్నాయి.

### 42 శాతం బీసీలకు ఇవ్వాల్సిందే

కాంగ్రెస్ పార్టీ మాత్రం స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం సీట్లును బీసీలకు ఇస్తామని ప్రకటించి అమలు చేసే ప్రయత్నం చేస్తా ఉన్నారు. 50 శాతం రిజర్వేషన్ కుమించి ఇవ్వకూడదు అని చెప్పి ముందుకు వెళ్లాలని చెప్తున్నా ఈ విషయంపై సుప్రీంకోర్టుకు వెళ్లయిన 42 శాతం సాధించాలని ప్రయత్నాలకు మొదలుపెట్టారు.42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాల్సిందేనని భావిస్తే రాజ్యాంగ సవరణకు పార్లమెంట్లో మద్దతు కూడగట్టి ఆమోదం పోందుతేనే 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అమలు మార్గం సుగము అవుతుందని పరిశీలకుల భావిస్తున్నారు. ఏది ఏమైనా స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో తీవ్రజాప్యం జరిగే పరిస్థితి కనిపిస్తుంది. ఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోని ముందుకు సాగాల్సిన పరిస్థితి ఉందని ప్రజలు అనుకుంటున్నారు.

### వాయిదాల పర్వం కోనసాగిస్తున్న హైకోర్టు

ఇది ఇలా ఉండగా మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలపై విచారణను హైకోర్టు ఈనెల 24 తేదీకి వాయిదా వేయగా స్థానిక సంస్థల ఎన్నికలపై మరింత జాప్యం జరిగే అవకాశం ఉందని పలువురు విమర్శలు చేస్తున్నారు.బీసలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో కొంత అగ్రవర్ణ కులాల వాళ్ళు మళ్లీ బీసీలకు ఆదిపత్యం దక్కకూడదని ఉద్దేశంతో కుట్రలు పన్నుతున్నారని అందుకే హైకోర్టు విచారణ విషయంలో ముందు కెళ్లకుండా అడ్డుపడుతున్నారని బీసి నాయకలు ఆరోపిస్తున్నారు.

# మహారాష్ట్రలో వికసించిన పరకాల ప్రతిభ

## కేసు దర్యాప్తులో ఐపిఎస్ శ్రవణ్ దత్ అసమాన


## అభినందించి అవార్డు అందజేసిన కేంద్ర ప్రభుత్వం



**ప్రజాపక్షం/పరకాల :** మహారాష్ట్ర లోని నందూరు బార్ జిల్లా ఎస్పీగా పని చేస్తున్న శ్రవణ్ దత్ కు కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. 2025 సంవత్సరానికి ఉత్తమ దర్యాప్తు విభాగంలో కేంద్ర గృహ మంత్రి దక్షత పతకాన్ని న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల పట్టణానికి చెందిన సాధారణ మధ్య తరగతి కుటుంబానికి చెందిన శ్రవణ్ దత్.. తొలుత ఆరున్నర ఏళ్లపాటు ఐటీ రంగంలో పనిచేశారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో రెండేళ్లు పనిచేసి ఉద్యోగం వదులుకొని సివిల్స్ రాశారు. 2015లో సివిల్స్ విజేతగా నిలిచి ఐపీఎస్ కు ఎంపిక అయ్యారు. 2016 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి శ్రవణ్ దత్ సివిల్స్ కు ఎంపికైన తరువాత మహారాష్ట్ర కేడర్ లో పర్భణి జిల్లా జింతూరులో అసిస్టెంట్ సూపరింటెండెంట్ గా విధుల్లో చేరి ఒక క్లిష్టమైన నేర కుట్ర, హత్య కేసును అత్యంత నైపుణ్యంతో దర్యాప్తు చేసినందుకు గాను అవార్డుకు ఎంపికయ్యారు.2021, మే నెలలో రోడ్డు ప్రమాదంలో ఒకరు మరణించినట్లు కేసు నమోదు అయింది. ఇదే కేసు అదే ఏడాది జూలై నెలలో శ్రవణ్ దత్ కు విచారణకు వచ్చింది. ఫోరెన్సిక్, డిజిటల్, భౌతిక ఆధారాల సమగ్ర విశ్లే షణ ద్వారా నేరకుట్ర, హత్య అని నిర్ధారించారు. దీనిపై ఐపీసీ 302, 120బీ సెక్షన్లు చేర్చి మూడు వారాల్లోనే నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. 70 రోజుల్లోనే చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును బాంబే హైకోర్టు (ఔరంగబాద్ బెంచ్) పర్యవేక్షణలో విచారణకు వెళ్లింది. 2024లో నలుగురు నిందితులను హత్య, నేరకుట్ర నేరాల కింద రెండు జీవితఖైదు శిక్షలకు దోషులుగా పర్భణి సెషన్స్ కోర్టు తేల్చింది. అప్పటి ఏసీపీ శ్రవణ్ దత్ దర్యాప్తును ప్రత్యేకంగా ప్రశంసించింది. సంఘటనల గొలుసును శాస్త్రీయంగా పునర్నిర్మిం చిన విధానాన్ని అభినందించింది. ఇలాంటి అసాధారణ దర్యాప్తు నైపుణ్యం, కర్తవ్య నిష్ఠ, వృత్తి ప్రావీణ్యా నికి గుర్తింపుగా అవార్డు దక్కింది. ఉమ్మడి వరంగల్ జిల్లా పరకాల పట్టణానికి చెందిన సోదా శ్రవణ్ దత్ కు కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక అవార్డు దక్కడం పట్ల కుటుంబీకులు, చిన్ననాటి స్నేహితులు, పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కోటగుళ్లలో ఘనంగా కార్తిక సోమవార పూజలు

## దీప దానాలు చేసి పూజలు నిర్వహించిన మహిళలు



**ప్రజాపక్షం/గణపురం:**కార్తీక మాసోత్సవాల్లో భాగంగా రెండవ సోమవారం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఘనంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, విజయ దంపతులు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మీ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. సోమవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని దీప దానాలు చేశారు. నాగేంద్రుని వద్ద ఉసిరి ,మారేడు మేడి తెల్లజిల్లేడు రావి చెట్ల వద్ద ఉసిరికాయలతో దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్‌డిఓ

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని జీడికల్ గ్రామంలోని గల, ప్రముఖ పుణ్యక్షేత్రమే, శ్రీ జీడి కంటి వీరాచల శ్రీ రామచంద్రస్వామి రామచంద్రస్వామి దేవాలయంలో, నవంబర్ 4వ తేదీ నుండి జరిగే బ్రహ్మోత్సవాలు జరిగే ఏర్పాటు అభివృద్ధి పనులను, సోమవారం ఆర్డిఓ గోపి రాం ఆలయ ప్రాంగణంలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలలో వివిధ గ్రామాల నుండి మండలాల నుండి, వచ్చే భక్తులకు, ఇబ్బంది కలగకుండా, వచ్చే భక్తులకు, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వారు తెలిపారు. జరుగుతున్నటువంటి ఏర్పాటు పనులను, త్వరగా పూర్తి చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్, ఎంపీడీవో శివ శంకర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, కిషోర్, ఆలయ సిబ్బంది, భరత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బుగులోని జాతర పనులను పరిశీలించిన డీ ఎస్పీ

**ప్రజాపక్షం/రేగొండ:** శ్రీ బుగులోని వెంకటేశ్వరుడి జాతర పనులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిఎస్పీ సంపత్ రావు పర్సిలించారు. గుట్ట పైకి నూతనంగా నిర్మిచిన మెట్ల ద్వారా కాలి నాడక నా వెళ్లి పర్సిలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతర లో ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా చిట్యాల, ఘనపూర్ సర్కిల్ నుండి మల్లేష్, కరణ్ రావు సిఐల ఆధ్వర్యంలో 200 మంది పోలీస్ బృందం తో జాతర మొదలు కొని ముగిసే వరకు బందో బస్తూ నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. అదే విధంగా జాతర ఏర్పాట్ల లో ఇలాంటి లోపల ఉండరాదు అని ఆలయ చైర్మన్ కు, పార్కింగ్ పక్క గా ఏర్పాటు చేసి వాహనాల ను తరలిస్తాం అని అన్నారు రమణ రెడ్డి,, శ్రీనివాస్, చిట్యాల సీఐ మల్లేష్ ఘనపూర్ సీఐ కరణ్ రావు, ఎస్ఐ , సిబ్బంది ప్రవీణ్ మల్లేష్ ఉన్నారు.

## యూనియన్ బ్యాంక్ సర్వీస్ సేవలను వినియోగించుకోండి

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్ వినియోగదారుల సేవ కేంద్రాన్ని సొసైటీ కాంప్లెక్స్ లో సోమవారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ శరత్ మాగ్నట్ కన్సల్టెన్సీ క్లస్టర్ చిరంజీవి తో కలసి నూతనంగా ప్రారంభించారు. బ్యాంక్ మేనేజర్ శరత్ మాట్లాడుతూ, యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా సర్వీస్ పాయింట్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే బ్యాంక్లో వినియోగ దారునికి ఎలాంటి సర్వీస్ అందించు చున్నామో అలాంటి సర్వీస్ లు అన్ని రకాల సేవలు సిఎస్‌పి ద్వారా వినియోగ దారులు పొంద వచ్చు అని సేవలకు ఎలాంటి రుసుము చెల్లించ అవసరం లేదు ఇక నుండి మండల ప్రజలకు యూనియన్ బ్యాంక్ సేవలు సులభతరం అవ్వాలని బ్యాంక్ లలో గంటల తరబడి ఉండకుండా వినియోగదారులకు సౌలభ్యం కొరకు సర్వీస్ పాయింట్ సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మిత్ర బండపెల్లి జయశ్రీ కుడుముల లక్ష్మి నారాయణ, కొమరగిరి కేశవరావు, సయ్యద్ హుస్సేన్, బండపెల్లి గోపి, బుట్టో గద్దం అనిల్, రవి పాల్గొన్నారు.

## ఇగ్నో హైదరాబాద్ రీజినల్ సెంటర్ డైరెక్టర్‌గా వరంగల్ వాసి

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం మొట్ట మొదటి రీజినల్ సెంటర్ ఇగ్నో హైదరాబాద్ రీజినల్ సెంటర్ నూతన రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రాజు బొల్లా నియమితులయ్యారు. డాక్టర్ రాజు తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామం నుంచి తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. నేడు ఇగ్నో హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం పలువురికి ఆదర్శప్రాయం. డాక్టర్ రాజు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి బాటనీలో పీజీ, పీహెచ్‌డీ పూర్తిచేసి మొదటగా జనగామలోని ఏబీవీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేశారు. తరువాత 2011లో కేరళ ఇగ్నో త్రివేంద్రం రీజినల్ సెంటర్ అసిసెటు రీజనల్ డైరెక్టర్‌గా పనిచేసి ఆ తరువాత ఇగ్నో హైదరాబాద్ రీజినల్ సెంటర్‌కు బదిలీ అయ్యాక 2023 నుంచి డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు. ఇగ్నో హైదరాబాద్ రీజినల్ సెంటర్ పరిధిలో అడ్మిషన్ల ప్రక్రియ, కొత్త అధ్యయన కేంద్రాల కేటాయింపులు, పలు ఇగ్నో అడ్మిషన్ల, ప్రమోషన్ ప్రచార కార్యక్రమాల్లో చురుగా పనిచేస్తూ యూనివర్సిటీ ఉన్నతాధికారులు ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడూత.. ప్రస్తుతం హైదరాబాద్ రీజినల్ సెంటర్‌కు డైరెక్టర్‌గా నియామకం అవడం సంతోషంగా ఉందని దేశంలో ఇగ్నో మొదటి రీజినల్ సెంటర్ అయిన హైదరాబాద్ రీజినల్ సెంటర్‌ను మరింత ప్రగతి పథంలో ముందుకు నడిచే విధంగా కృషి చేస్తానని, తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్నత విద్యలో విద్యార్థుల ఎన్రోల్మెంటు పెంచడానికి కృషి చేస్తానని, దూర విద్య అందని మారుమూల గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో ఇగ్నో సేవలను మరింత విస్తరించడానికి కృషి చేస్తానన్నారు. డాక్టర్ రాజు బొల్లా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా హైదరాబాద్ రీజినల్ సెంటర్ సిబ్బంది, పలు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లు, అకాడమిక్ కౌన్సిలర్లు అభినందనలు తెలిపారు.



## విధ్య,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** బిసిలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ, పార్లమెంట్లో చట్టం చేయాలని చేసిన చట్టానికి రాజ్యాంగ రక్షణ కొరకై తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను సంయుక్తంగా డిమాండ్ చేస్తూ ఎల్కతుర్తి మండల తహసిల్దార్ కు సాధన సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు. తదనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, కేంద్రంపై ఒత్తిడి పెంచి రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి అమలు చేయించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తనపై వేసుకుని, ఆ దిశగా కార్యాచరణ తీసుకోవాలన్నారు. బీసీలలో అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా ఉప వర్గీకరణ చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం 20,000 కోట్లు ఖర్చు చేస్తానని ప్రకటించినప్పటికీ, మొదటి సంవత్సరంలో కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించి, 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ సంవత్సరం కూడా ఖర్చులు ఇదే విధంగా ఉన్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్యా, ఉపాధి హార్దిక అభివృద్ధి కోసం మొత్తం రెండు సంవత్సరాల గాను, 40 వేల కోట్లు తక్షణమే కేటాయించి ఖర్చు చేయాలని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు బోర్డు చైర్మన్ పదవులు సలహా మండల్లలో ప్రాతినిధ్యం ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన ప్రకారం చిత్తశుద్ధితో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందేలా చూడాలని, ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.



## సమష్టి పోరాటాలకు బిసిలు సిద్ధం కావాలి

**ప్రజాపక్షం/తొర్రూరు:** రిజర్వేషన్లసాధనకు బిసిలు సమిష్టి పోరోటాలకు సిద్దం కావాలని బిసి జేఏసీ నాయకులు అన్నారు. తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిసి కులాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్ల సాధనకు బీసీలు సమిష్టి పోరుకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. 42శాతం రిజర్వేషన్ల అంశాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడమే అసలు పరిష్కారమని అన్నారు. రాజ్యాంగంలో ఉన్న హక్కులు బీసీలకు దక్కడం లేదని, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కొత్తూరు రమేశ్, కొండ్ల యాకయ్య, దేవరకొండ శ్రీనివాస్, కొదునూరు సధాకర్, అల్లాబాబు, పుప్పాల మధు, పులిపాటి సోమలింగం, బుర్రి సత్యం, సాదు రాములు, బండారి కొండయ్య, భాషబోయిన పూర్ణ చందర్, డొనుక ఐలయ్య, దొనికెన కుమారస్వామి, కస్తూరి పులేందర్ తదితరులు పాల్గొన్నారు.




## పంట నష్టపోయిన రైతును ఆదుకోవాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షానికి మండలంలో రైతులు వేసిన వరి, పత్తి పంట చేతికి అదినట్టే అంది పంట నీటి పాలై రైతులకు తీరని నష్టం చేకూర్చింది. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రైతుల పంట నష్టానికి కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యమే కారణమని ఆయన ఆరోపించారు. పంట నష్టపోయిన ప్రతి రైతాంగాన్ని ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా భారీ వర్షాలు కురిసిన ప్రతీసారి తహశిల్దార్ కార్యాలయం కూత వేటు దూరంలో గల వరంగల్ హైధరాబాద్ జాతీయ రహదారికి వెల్ది వాగు నుండి వచ్చే వరద తాకిడికి జాతీయ రహదారి కోతకు గురయ్యే ప్రమాదం ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంది. క ఈ పరిశీలనలో బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల యాదవ్, నాయకులు అఖిల్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, శ్రీకాంత్‌గౌడ్, చందర్ నాయక్, రాజ్ కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** వరంగల్ నగరంలోని శంభునిపేట లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009 2010 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యర్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. 15 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం వేడుకల్లో కలుసుకొని తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. తమకు పాఠాలను బోధించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ప్రస్తుతం చదువుకున్న విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ సమ్మేళనాలు ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని ఇనుమడింప చేయడానికి ఉపయోగపడతాయన్నారు. లక్ష్యసాధనకు పూర్వ విద్యార్థులు శ్రమించాలని కోరారు. పూర్వ విద్యార్థులు తమ తమ పిల్లలకు మంచి చదువును అందించాలని.. వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జీవిత ప్రయాణంలో ఎదురైన సమస్యలను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి.. ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, ఉపాధ్యాయులు.. బండ రవీందర్, పెరుమాండ్ల సాంబమూర్తి, భాస్కర్, రవీంద్ర బాబు, తిరుపతి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మనుస్ హెచ్ ఓసీ టిబి వ్యాధిగ్రస్తులకు పోషణ కిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం లో మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ వారి సహకారంతో 40 నిక్షయ్ పోషణ కిట్లను టీబీ పేషెంట్లకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి తో బాధపడే వారు సమయానుకూలం గా మందులను వేసుకోవాలని అలాగే చక్కటి పోషక విలువలతో కూడినటువంటి ఆహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని, సమాజంలో బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఒక టీబి పేషెంట్ల ను ఆరు నెలల కాలం దత్తత తీసుకొని వారికి మానసిక ధైర్యాన్ని, పోషనార్థం సహకారం ఇచ్చినట్లయితే వారు త్వరగా కోలుకోవడానికి అవకాశం ఉంటుందని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు, మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి,మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ మహేష్, జిల్లా టిబి కోఆర్డినేటర్ నగేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ విజయ్, స్టాఫ్ పాల్గొనడం జరిగినది.

## విద్యార్థులకు అండగా ఉంటాం

**ప్రజాపక్షం/తొర్రూరు:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ వివిధ పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు అండగా ఉంటూ సహాయ, సహకారాలను అనుమాండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అందజేస్తామని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన నరేశ్‌కుమార్, రజితల కుమార్తెలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ చెస్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్న వెన్నమల్ల దస్నిక, దిలీషాలను శాలువాతో సన్మానం చేసి ఆర్థిక సహాయాన్ని తిరుపతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థినీలు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకువచ్చి తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేసి భవిష్యత్‌లో ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, అనుమాండ్ల ప్రవీణ్‌రెడ్డి, ఎనమాల రాకేశ్, శ్రీకాంత్; కృష్ణ, ధర్మారపు మహేందర్, అనుమాండ్ల యాకూబ్‌రెడ్డి, యనమల శ్రీనివాస్, ధర్మారపు నాగయ్య, యనమల రవి, మీనాలక్ష్మి , బింధు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చిట్టబోయిన మహంకాళి అనే వ్యక్తి ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్తున్నానని చెప్పి అంజయ్య బావిలో ఉరివేసుకుని చనిపోవడం జరిగిందన్నారు. మృతుని కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్టు పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజా పక్షం/నెక్కొండ:** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతీ ఏటా నిర్వహించే చెకుముఖి సైన్స్ సంబురాలు 2025 పోస్టర్‌ను సోమవారం ఎంఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ.. సమాజంలో శాస్త్రీయ ఆలోచనలను వ్యాప్తి చేయడంలో జన విజ్ఞాన వేదిక కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గత 36 ఏళ్లుగా విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీయడంలో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడంలో ఈ వేదిక నిరంతరం కృషి చేస్తుందన్నారు. మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. 2002 నుంచి నెక్కొండ మండలంలో 8, 9, 10 తరగతి విద్యార్థుల కోసం చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్టు నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 7 పాఠశాల స్థాయిలో, 21న మండల స్థాయిలో, 28న జిల్లాస్థాయిలో, డిసెంబరు 12, 13, 14 తేదీల్లో నిర్వహించనున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల 8, 9, 10 తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని, ప్రథమ స్థానంలో నిలిచిన వారికి బహుమతులు అందచేస్తారన్నారు. సమగ్ర శిక్ష విభాగం సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వివరాలకు జిల్లా కోశాధికారి పాక శ్రీనివాస్ 9491820895కు సంప్రదించాలన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం / వేలేరు :** మండలంలోని మల్లికుదుర్ల,సోడశపల్లి,వేలేరు,శాలపల్లి,గుండ్ల సాగర్ గ్రామాలలో సోమవారం వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఎపిఎం అనిత, మండలవ్యవసాయ శాఖఅధికారి కవిత తదితరుల ఆద్వర్యంలో ప్రారంబించారు,ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మిమోసపోకూడదనే సదుద్దేశంతోనే ప్రభుత్వమే దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తోందని అన్నారు.మొదటి రకం దాన్యానికి 2389/రూపాయలు,రెండవ రకం దాన్యానికి 2369/ రూపాయలు చెల్లించడమేకాకుండా సన్నరకం వరి దాన్యానికి క్వింటాకు 500/రూపాయలు బోనస్ చెల్లిండం జరుగుతోంది కనుక మీమీగ్రామాలలోని ఐకెపి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే దాన్యం అమ్ముకోవాలని కోరుతూ బస్తాకు 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని కొనుగోలు దారులకు పలుసూచనలు చేశారు.కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి కవిత,ఎపిఎం అనిత,సిసిలు సురేష్,రమాదేవి,వివిధ పార్టీల నాయకులు,విఒఎలు,మహిళాసంఘాల సభ్యులు హమాలీలు రైతులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ప్రజా పక్షం/రాయపర్తి:** రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఊకల్ గ్రామంలో పిఎసిఎస్, తిరుమలాయపల్లి, కొండూరు, జింకురాంతండా, ఎర్రకుంట తండా గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళారులను నమ్మి మోసపోవద్దనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతు తమ ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు పొందాలన్నారు. జిల్లాలోనే ఏ మండలంలో లేనివిధంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఒక రాయపర్తి మండలంలోనే 47 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, రాయపర్తి పాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్‌రెడ్డి, డైరెక్టర్ కుంట రమేశ్, భూక్య సమ్మయ్య, మందాటి సుదర్శన్‌రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, చిర్ర మల్లయ్య, ఉల్లెంగుల నర్సయ్య, పాల్వంచ కోటేశ్వర్, ఇల్లందుల భగవాన్, కాంచనపల్లి వనజరాణి, చెవ్వ కాశీనాథం, జనగామ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సేవలు వినియోగించుకోవాలి

### జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమాన్ని, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నిర్వహించారు. ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుండి మొత్తం 16 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుంది. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అలాగే, ప్రతి సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లకు లాలాయిగూడెం వాసుల మొర



**ప్రజాపక్షం/ములుగు:** నిరుపేదలమైన తమకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయలని ములుగు మండలం సర్వాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని లాలాయిగూడెంకు చెందిన 21 మంది మహిళలు ఈ రోజు జిల్లా కలెక్టర్ టీ ఎస్ దివాకర ని కలిసి తమ దరఖాస్తు సమర్పించుకున్నారు ఈ సందర్భంగా లాలాయిగూడెం మహిళా బృందం మాట్లాడుతూ మొదలిటి వాడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు మొత్తం సర్వాపురం వారికే ఇచ్చారని నలభై కుటాంబాలు గల తమ లాలాయిగూడెం ప్రజలను అధికారులు విస్మరించారని అన్నారు ఇండ్లు లేని నిరుపేదలమైన మాకు తదుపరి విడతలోనైనా ఇండరమ్మ ఇండ్లను కేటాయించాలని కలెక్టర్‌ని మంత్రి సీతక్కను వేడుకుంటున్నమని తెలిపారు కలెక్టర్ దివాకర్ సానుకూలంగా స్పందించి మొదటి విడతలో ఐదు వేల ఇండ్లు మాత్రమే మంజూరు అయ్యాయని తదుపరి విడత సమయంలో లాలాయిగూడెం గ్రామస్తల దరఖాస్తును తప్పక పరిగణనలోకి తీసుకుంటామని హామి ఇచ్చారు ప్రజావాణి సమయానికి అందుకోలేక ఆవేదన చెందుతున్న తమను అర్థం చేసుకొని కలెక్టర్ వద్దకు తమను తీసుకువెళ్లి సమస్యను వివరించి తమ గోడు వెళ్లబోసుకునే అవకాశం కల్పించిన ప్రియ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పింగళి నాగరాజు కు లాలాయిగూడెం మహిళలు ధన్యవాదాలు తెలిపారు.

# మరిపెడలో ఎమ్మెల్యే అతిథి గృహం కార్యాలయం ముట్టడి

**ప్రజాపక్షం/మరిపెడ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల500 కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ ను విడుదల చేయాలని సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ క్యాంప్ ఆఫీసు ను ముట్టడించారు.ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలలో చదువుతున్నటువంటి లక్షలాది మంది విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గాఢ నిద్రలో ఉందని మండిపడ్డారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఉన్నటువంటి విడుదల చేయకుంటే లక్షలాది మంది విద్యార్థులు రోడ్లు ఎక్కుతారని హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్రం లోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు తమ పదువులకు రాజీనామా చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు కొలిపాక వీరేందర్, మరిపెడ బంగ్లా మండల కోకన్వీనర్ బాణాల గోపి, నాయకులు మనోహర్, జెన్నిస్, రితీష్, కుమార్, ఉదయ్, కిరణ్, వెంకటేష్, రోహిత్, సాగర్, అఖిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో పంట నష్టం

**ప్రజాపక్షం/ గూడూరు:** నకీలీ విత్తనాలు వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని రైతుల ఫిర్యాదు మేరకు సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం రాములు తండా చిర్రకుంట తండాల వరి పంటను కృషి విజ్ఞాన మల్యాల వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ దిలీప్ కాంత్రిలు పంట పోలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా పోనుగోడు గ్రామం రాములుతండా వరి పంటను పూర్తిగా పరిశీలించామని హైదారాబాదుకు నివేదికను అందజేసి ఈ సీడ్స్‌పై పరిశోధన చేసి రై తుకు న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ సహాయ సంచాలకులు మురళి గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ రైతులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్



**ప్రజాపక్షం/ నర్సంపేట:** పెండింగ్ స్కాలర్ షిప్స్‌ను తక్షణమే విడుదల చేయాలని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎం. రామ్‌రాజ్, పరమేశ్వర్, జీజుల సాగర్, తిరుపతిలు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ కళాశాల యాజమాన్యం సంఘం పిలుపు మేరకు ప్రైవేట్ కళాశాలలను నర్సంపేటలో సోమవారం స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. అనంతరం వారు ఆర్డీవోకార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షి గా ఇచ్చిన మాట ప్రకారం బకాయి ఉపకార వేతనాలు విడుదల చెయ్యాలని లేకపోతే ఇచ్చేవరకు కళాశాలలు బంద్ కొనసాగిస్తామన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ వినతి

**ప్రజా పక్షం/రాయపర్తి:** తెలంగాణ బిసి, ఎస్‌సి, ఎస్‌టిల రాజ్యాధికార సాధన సమితి మేరకు మండల బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెట్టి శాస్త్రీయబద్ధంగా శాశ్వతంగా చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో కాసరబోయిన శ్రీనుయాదవ్, బిక్షపతి ముదిరాజ్, పోగులకొండ అశోక్, విష్ణు, రాపాక ప్రశాంత్, సంతోష్, విజయ్‌కుమార్, సునీల్, వేల్పుగొండ గణేష్, వేల్పుగొండ స్వామి, ఇల్లబెల్లి సాగర్, కందుకూరి సదానందం, మహేందర్, కొత్తూరు మల్లేశ్, గారె వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రమేశ్ కుటుంబానికి అండగా ఉంటా

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని ఏకే తండా బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు హలవత్ రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం ఆయన చిత్రపటానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రమేశ్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజ వైస్ ఎంపీపీ ఎనగందుల యాక నారాయణ, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, ఫౌండేసన్ ప్రతినిదులు గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చందు లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని గట్టికల్ గ్రామానికి ఇచెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాంచర్ల లక్ష్మ ణ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం ఆయన దశ దినకర్మలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెవ్వు కాశీనాథం, గట్టిగల్ గ్రామ అధ్యక్షుడు మేర్గు సంతోష్, గ్రామ సీనియర్ నాయకులు బిక్షపతి, ప్రభాకర్, రాము, సత్యనారాయణ, లింగమూర్తి, దర్గయ్య, కిషోర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన జెసి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సోమవారం పరిశీలించి సెక్షన్ వైస్ పనులను సమీక్షించారు. జిల్లా కేంద్రంలోని స్మశానవాటికు వెళ్లి అక్కడ అభివృధి పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డిఇ, ఎఇ, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్‌పంటలతో అధిక లాభాలు

ప్రజాపక్షం/నర్సాపూర్:ఆయిల్‌పామ్ పంటలతో అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ అధికారి దీపిక అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామంలోని అశోక్ యాదవ్ 3 ఎకరాల వ్యవసాయ భూమిలో పరమేశ్వర రాజు కు 2.5 ఎకరాల వ్యవసాయ భూమాలలో ప్రభుత్వ సబ్సిడీ రూపంలో 200 ఉన్న మొక్కను 20 రూపాయలకు అందజేయడం జరిగింది. డ్రిప్ సబ్సిడీ ఎస్‌సి, ఎస్‌టి రైతులకు 100 గాను జనరల్ రైతులకి 90 శాతం సబ్సిడీ పైన అందించడం జరుగుతుంది. ఆయిల్‌పామ్ వేయడం వల్ల రైతులకు అధిక లాభాలు వస్తున్నాయి. రైతులు అభివృద్ధి చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ పర్సన్ అజయ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మోహన్ తేజస్విని మరియు రైతులు పాల్గొన్నారు.

# తండాలో నీటి సమస్యకు పరిష్కారం

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం సీతారాంతండాలో నీటి సమస్య నెలకొనడంతో తండా ప్రజల విజ్ఞప్తి మేరకు తాజా మాజీ జెడ్‌పిటిసి పబ్బమహేశ్‌గుప్తా తన సొంత ఖర్చులతో నూతన బోరును వేయించి నీటి సమస్యను పరిష్కరించారు. సోమవారం నూతన బోరును ప్రజలతో కలసి ప్రారంభించారు. మండలంలో ఏ సమస్య ఉన్నా తనవంతు సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం తండా ప్రజలకు మాజీ జెడ్‌పిటిసిపబ్బమహేశ్‌గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/అల్లాదుర్గం:సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేదవారికి ఆదుకోవడం ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వము పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెలు జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ మహేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు బెతయ్య, బిసి సెల్ మండల అధ్యక్షుడు నర్సింలు, మాజీ ఎంపిటిసి విఠల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాపక్షం/కొండాపూర్:గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది , కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి వయస్సు 3540 గల వ్యక్తి బిచ్చమెత్తుకుని జీవనం కొనసాగించేవాడని ,గత మూడు రోజుల నుండి ఏమి తినకుండా మునిదేవుని పల్లి గ్రామ శివారు లోని రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు సమాచారం అందగానే అట్టి వ్యక్తిని ఆదివారం రాత్రి 7 గంటలకు చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 11 గంటలకు వ్యక్తి మరణించాడని తెలిపారు. ఈ యొక్క వ్యక్తి వివరాలు తెలిసిన వారు కొండాపూర్ పోలీస్‌స్టేషన్‌నెం 8712 656722, 8712656748లకుసమాచారంఅందించవలసిందిగా కోరుతున్నారు.

# లింగోజిగూడ తండాలో తాగునీటి కటకట

## పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని లింగోజిగూడతండాలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో మిషన్ భగీరథ పథకం మంచినీటి ట్యాంకును నిర్మించి మంజీరా నీటిని తాగునీరుగా అందించడం కూడా జరిగింది. తండాలో ఉన్న మంచినీటి ట్యాంకుకు నీటి సరఫరా కోసం మరో మోటరును కూడా గ్రామపంచాయతీ ద్వారా బిగించి తండావాసులకు తాగునీరును అందిస్తుండేవారు. కానీ గ్రామాలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు లేని కారణంగా ప్రభుత్వం ప్రత్యేక పాలన చేపట్టగా మారుమూల గిరిజన తండాలలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. లింగోజిగూడ తండాలో గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకుండా వాల్‌వద్ద నిలిపివేశారని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంకు మోటరకు ఉన్న స్టాటర్‌లో కొంత మరమ్మత్తులు రావడంతో నీటి సరఫరా నిలిచిపోయి తండా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతు వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకుంటున్నామని తండా ప్రజలు తెలిపారు. స్టాటర్ బాగుచేయించండని గ్రామపంచాయతీ కార్యదర్శి మహిపాల్‌ను అడిగితే మాకే ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేదని ప్రతీ ఇంటికి డబ్బులు వసూలు చేసి బాగుచేయించుకోండని సమాధానం ఇస్తున్నారని తండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి లింగోజిగూడ తండాలో నీటి సమస్య పరిష్కారానికిఅధికారులనుఆదేశించాలనిడిమాండ్ చేశారు.

# భారత ఆర్మీని కించపరుస్తూ మాట్లాడిన మాటలకు నిరసన



ప్రజాపక్షం/కొండాపూర్:రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు కొండాపూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జుబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భారత సైన్యం సాధించిన విజయాన్ని అవమానిస్తూ మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తూ మల్కాపూర్ కూడలి వద్ద జాతీయ రహదారి పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండాపూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాట్లాడుతూ ఆపరేషన్ సిందూరాతో పాకిస్తాన్ ను అన్ని విధాలుగా నష్టం చేసి మన భారత సైన్యం విజ యం సాధిస్తే ఒక వర్గం ఓట్ల కోసం భారత ఆర్మీని అవమానించి మాట్లాడడం సరైనది కాదన్నారు. ఈ విష యం కూడా ముఖ్యమంత్రి కి తెలియడం లేదా అని ఎ ద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అ ద్రాది యెల్లయ్య జిల్లా నాయకులు గొల్ల మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజేందర్‌రెడ్డి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివ సీనియర్, నాయకులు ,ప్రవీణ్, గౌడ్, మల్లారెడ్డి ,శ్రీనివాస్ ,హరేకృష్ణ గౌడ్ ,సూర్య నాయక్, వెంకట్ రెడ్డి, మహేష్ మల్లేశంపాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి



ప్రజాపక్షం/అల్లాదుర్గం:రైతులు తమ పంటను నేరుగా ప్రభుత్వానికి విక్రయించి మద్దతు ధరను పొందాలనే సంకల్పంతో ప్రభుత్వం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి పేర్కొన్నారు. అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ గ్రామంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. దళారీ వ్యవస్థను నిర్మూలించి, రైతులు మద్దతు ధర ను పొందేందుకే ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389, బీ గ్రేడ్ 2369 రూ.మద్దతు ధర ను ప్రకటించిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రుక్మిణి, మాజీ ఎంపీటీసీ విఠల్ రెడ్డి, డీలర్ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు సామ్య నాయక్, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ప్రజాపక్షం/అల్లాదుర్గం:ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో రైతుల పత్తి, వరి, మినుము పెసర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతులు నష్టపోయిన పంటలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అంచనా నివేదికను ప్రభుత్వానికి అందించి తక్షణ నష్టపరిహారాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలని అల్లాదుర్గం తహసిల్దార్ మల్లయ్యకు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జిన్నా భాస్కర్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేయనక పగలనక రైతులు కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయానికి వర్ష ప్రభావం వల్ల పూర్తిగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు నష్టపోయిన పంటలకు తక్షణమే ఆర్థిక సహాయం చెల్లించాలని ఆయన వినతి పత్రంలో కోరారు. ప్రధాన కార్యదర్శి కాల రాములు, బిజెవైఎం అధ్యక్షులు వడ్ల బాలరాజ్, రైతులు ఉన్నారు.

# నేటి ప్రజావాణికి 32 వినతులు

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



ప్రజాపక్షం/సంగారెడ్డి :ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 వినతులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 32 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్‌ఓ పద్మజ రాణి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

## తహసీల్దార్ శ్రీనివాస్ వెల్లడి



ప్రజాపక్షం/నిజాంపేట్:అకాల వర్షాలు ఏ సమయంలో సమీపిస్తున్నయో! అర్థం కావడం లేదని రైతులు అకాల వర్షాలకు అప్రమత్తం గా ఉండాలని తహసిల్దార్ శ్రీనివాస్ అన్నా రు. నిజాంపేట మండలంలో మాట్లాడుతూ, రైతులు ఆరుకాలం కష్టించి పండించిన పంట కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోశారాని కాబట్టి అకాల వర్షాలకు ధాన్యాన్ని కాపాడుకోవాలన్నారు. రైతులు టార్పోలిన్లు అందుబాటు లో ఉంచుకోవాలన్నారు. అలాగే నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యాన్నికొనుగోలుకేంద్రాలవద్దకు తీసుకురావాలని సూచించారు.

# అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం



ప్రజాపక్షం/వెల్దుర్తి:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నెల్లూరు గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 41 రోజులపాటు అయ్యప్ప దీక్ష చేపట్టిన పిట్ల ప్రణయ్ అనే కన్య స్వామి గృహంలో నిర్వహిస్తున్న అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అభిషేకాలు, భక్తి గీతాలు భజన కీర్తనల మధ్య అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజేష్ గురుస్వామి, నిత్యాన్నదాన ప్రభు ఆగం రవీందర్ గౌడ్ గురుస్వామి, లక్ష్మణ్ గురు స్వామి,మంగళపర్తి శ్రీనివాస్ గురుస్వామి, అల్లిపూర్ ప్రభాకర్ గురుస్వామి, శ్రీనివాస్ యాదవ్ స్వామి, రవితేజ, పరమేశ్వర, నరేష్ సింగ్, సదాశివ, నిరంజన్, రాజు, సాయిగౌడ్, భాను, అంకిత్, సుధాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ క్వాలిటీ కంట్రోల్‌పై పర్యవేక్షణ

ప్రజాపక్షం/నిజాంపేట్ :నిజాంపేట మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు అందుతున్న మిషన్ భగీరథ నీటిపై క్వాలిటీ కంట్రోల్ ఎఇ సుధాకర్, మిషన్ భగీరథఎఇ బిక్షపతి పర్యవేక్షించారు. మండలంలోని నగరం తండా గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గల మిషన్ భగీరథ నీటికి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. వాటర్ ట్యాంకులు, ఇండ్లలోకి సరఫరా అయ్యే నీటిని పరిశీలించి వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్, మిషన్ భగీరథ హెల్పర్ పరశురాములు, బలిజ భాస్కర్, ఉన్నారు.

## రైతులు దళారులను నమ్మవద్దు



**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండలం కన్నూరు గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భాస్క ర్ రావు, నిర్వాహకులు,స్థానిక రైతులు పా ల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి మిత్రులు



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** 2003–04 పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు స్నేహితురాలైన అంకం స్వాతి అమ్మ అంకం నాగవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న స్నేహితులందరు రూ.21వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పింగిలి వేణుగోపాల్‌రెడ్డి, బృంగి కార్తిక్, మహేందర్, సంపత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇస్మాఖాన్ పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### సంగారెడ్డి శాసన సభ్యుడు చింతాప్రభాకర్



**ప్రజాపక్షం/సంగారెడ్డి** :సంగారెడ్డి జిల్లా ఇస్మాయిఖాన్ పేట వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. కెసిఆర్ పాలనలో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే సకాలంలో వారికి డబ్బులు జమ చేసే విధంగా కృషి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతుల ఇబ్బందులు వర్ణాతీమన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా లేరని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. దాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తగిన బరువులు గొనె సంచులు ,టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులకు ఏలాంటి కష్టం వచ్చిన వారికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ,మాజీ సిడిసి చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి , మనోహర్ గౌడ్, మాజీ జెడ్‌పిటిసి కొండల్ రెడ్డి , మండలపార్టీ అధ్యక్షుడు చక్రఫాణి , గోనేలా రఘు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు రూ. 30 వేల నష్టపరిహారం చెల్లించాలి

### భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్




**ప్రజాపక్షం/కొండాపూర్** :ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేల నష్ట పరిహారం చెల్లించాలని భారతీయ కిసాన్ సంఘ్ ఆద్వర్యంలో నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు పి నరసింహరెడ్డి, ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సింహారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ రెడ్డి హాజరై మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల పత్తి పంట దెబ్బ తినడం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరానికి రూ30 వేల నష్ట పరిహారం చెల్లించాలని భారతీయ కిసాన్ సంఘ్ తరపున డిమాండ్ చేశారు.పత్తిలో తేమ శాతం పెరిగినందున 8 నుండి 18 శాతం వరకు ఉన్న పత్తిని కూడా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చెరుకు పంట పండించడం కొరకు పెట్టుబడులు భారీగా పెరిగినందున చెరుకు ధర టన్నుకు రూ4500లను మద్దతు ధరను వెంటనే ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, పరియాద రామకృష్ణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు నరసింహరెడ్డి, జిల్లా సలహాదారులు, మురళీదర్‌రెడ్డి, దయానంద్ రెడ్డి, యువ ప్రముఖ్ మనోహర్ రెడ్డి, వీరన్న పటేల్ రాములు పోచయ్య రైతులు పాల్గొన్నారు.

## 15న జరగనున్న లోక్ అదాలత్ సందర్భంగా సమావేశం



**ప్రజాపక్షం/సంగారెడ్డి** :జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర సోమవారం న్యాయవాదులతో ఈ నెల 15వ తేదిన స్పెషల లోకఆదాలత్ సందర్బంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ చేయదగ్గ పోలీసు కేసులు, భార్యాభర్తల చిన్న చిన్న వివాదాలు ఎక్సైజ్ కేసులు బ్యాంక్ కేసులు తదతర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ ఆదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చునన్నారు. క్షణి కావేశంలో ఇరు వర్గాలు చిన్న చిన్న తగాదాలు, పడి కేసులు నమోదు జరిగే కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృదా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటు వంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసి మెలసి ఉండాలన్నారు. న్యాయవాదులు అందరు సహకారం అందించి ఈ లోకదాలత్‌ను విజయవంతం చేయాలని కక్షి దారులకు పెద్ద మొత్తం లో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సమావేశం నందు జిల్లా ప్రదాన న్యాయమూర్తి జిభవానిచంద్ర, జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి బి.సౌజన్య, జూనియర్ సివిల్ జడ్జీలు, ఆర్ అనిత ,కెధన లక్ష్మి దుర్గారాణి, బార్ ప్రెసిడెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/బెజ్జంకి:**ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వడ్లూర్ గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గునుకులకొండాపూర్ గ్రామానికి చెందిన చొక్కాల లక్ష్మ య్య (59) వడ్లూర్ గ్రామంలోని తన బంధువుల గృహప్రవేశ కార్యక్రమానికి స్కూటీపై వెళ్ళగా ప్రమాదావశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి మృతి చెందాడు మృతుడి కుమారుడు చొక్కాల శ్రీనివాస్ ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు.

## నిర్మల్ ఎమ్మెల్యేను కలిసిన చేర్యాల బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/కొండపాక:** నిర్మల్ ఎమ్మెల్యే బిజెపి శాసనపక్ష ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డిని చేర్యాల బిజెపి నాయకులు సోమవారం సాయంత్రం కలిశారు.యాదాద్రి భువనగిరి, జనగామ, సిద్దిపేట జిల్లాలలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించి తిరిగి వెళుతున్న క్రమంలో వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద ఆయనను కలిసి సమస్యలను విన్నపించారు.సిద్దిపేట జిల్లాలో ఉన్న చేర్యాల ప్రాంతం జనగామ అసెంబ్లీ నియోజకవర్గం ఉండడంతో పలు ఇబ్బందులకు గురవుతున్నామని, జిల్లా ఒకచోట నియోజకవర్గం మరొకచోట ఉండడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో జనగామ జిల్లా బిజెపి అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి అంకుగారి శశిధర్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, ఉమారాణి, రాజు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం మహాదానం

**ప్రజాపక్షం/తొర్రూరు** : నేత్రదానం మహాదానమని యన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు సూర్నం రామనర్సయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని చింతలపల్లి రోడ్డులో బైరు యాదగిరి మృతి చెందగా కుటుంబ సభ్యుల అనుమతితో కూల్ క్యాట్ డాక్టర్ పి.కిరణ్‌కుమార్ నేత్రాలను సేకరించగా డాక్టర్ రామనర్సయ్య ఎల్వి.ప్రసాద్ కంటి హాస్పిటల్‌కు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని, నేత్రాలను మరణానంతరం ఇవ్వడం ద్వారా మరొకరికి కంటిచూపు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్‌రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, పీజెడ్‌సీ ప్రతాపని వెంకటేశ్వర్లు, క్లబ్ జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌జిల్లా బ్యాటరీ, డిజిల్ దొంగల ముఠా అరెస్టు

### బ్యాటరీలు, డిజీల్ , 3.01లక్షల నగదు, కారు, ఆటోలు స్వాధీనం* సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయకుమార్



**ప్రజాపక్షం/ సిద్దిపేట** : అంతర్ జిల్లా దొంగలముఠాను అరెస్టు చేసి 28 బ్యాటరీలు, 4899 లీటర్ల డిజిల్, 3లక్షల నగదు, 18 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్ వెల్లడించారు. సిద్దిపేట జిల్లాతో పాటు యాదాద్రి, జగిత్యాల, జనగాం, సూర్యపేట జిల్లాలో దొంగతనాలకు పాల్పడినట్లు సిపి తెలిపారు. సోమవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్టు వివరాలను వెల్లడించారు. గత రెండేళ్లుగా సిద్దిపేట జిల్లాలో 16 దొంగతనాలు, రాచకొండ, జగిత్యాల. సూర్యాపేట,యాదాద్రిభువనగిరి, వరంగల్, జనగాం,మహబూబ్‌బాద్ జిల్లా పరిధిలో 33 వరుస దొంగతనాలకు పాల్పడిన ఐదుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. ఐదుగురు నిందితులను విచారించగా భద్రాద్రి కొత్తగూడేం జిల్లా చంద్రగుండమండలం అయ్యన్నపాలేంకు చెందిన బత్తుల గురుస్వామి , అలాగే చిన్నాన్న కుమారుడు సాయిరాంలు బైక్ మెకానిక్‌లుగా పనిచేసిన ఖర్చులకు సరిపోవటం లేదని ఆటోబ్యాటరీలు చోరీ చేయాలని నిర్ణయించుకున్నారు. గురుస్వామి సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో ఇసుక బట్టి నడిపిస్తున్న బత్తుల శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడిందని ,కూలీలు అవసరమున్నప్పుడు గురుస్వామి పంపించేవారు. కిరాణషాపు యజమాని బండారు శ్రీనివాస్, పోసాన్ పల్లి గ్రామానికి చెందిన స్క్రాప్ వ్యాపారం చేసే పుట్ట ఆంజనేయులుతో పరిచయం అయింది. బ్యాటరీ, డిజిల్ చోరీ చేస్తే విక్రయించేందుకు అవసరమైన వ్యక్తులు ఉన్నారని తన సోదరుడు సాయికి చెప్పారు. ఇద్దరు పగటి పూట రెక్కి నిర్వహించి టవర్‌లు ఎక్కడున్నాయని,నిర్మానుశ్య ప్రాంతాలను ఎంచుకొని రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడినారు. అలా దొంగతనాల తర్వాత పంపకాల విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి విడిపోయారు. బత్తుల శ్రీనివాస్ తమ మేనల్లుడు శంకర్ వరసకు బావమరిది లక్ష్మ ణ్‌లకు దొంగతనాల గురించి చెప్పగా సులువుగా డబ్బు సంపాధించేందుకు వారంత అంగీకరించారు. అందరు కలిస ముఠగా ఏర్పడినారు. గురుస్వామి.సాయిరాంలు ఆటోలో దొంగతనాలు వచ్చిన డబ్బుతో గురుస్వామి కారు కొన్నారు. తర్వాత కారులో వచ్చి దొంగతనాలకు పాల్పడారు. దొంగిలించిన బ్యాటరీలు పోసాన్‌పల్లి పుట్ట ఆంజనేయులు స్క్రాపుకు విక్రయించగా నాగపురికి చెందిన నూనే మహేందర్‌కు 4 బ్యాటరీలు, జోగురమేశ్‌కు 4,ఎండి హాజిమ్‌కు 3, శిలసాగరం రామచంద్రం 3 బ్యాటరీలు విక్రయించారు. దొంగిలించిన డిజిల్ మొత్తం గురువన్నపేటకు చెందిన బండారు శ్రీనివాస్‌కు విక్రయించారు. జనవరి 2024 నుండి మొన్నటి వరకు గ్రామశివారులో సెల్‌ఫోన్‌లను లక్ష్యంగా పెట్టుకొని బ్యాటరీ, డిజిల్ వరుసదొంగతనాలకు పాల్పడిన, బ్యాటరీ,డిజీల్ వి క్రయించి డబ్బులు, బ్యాటరీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణలో తాము చేసిన నేరాలను అంగీకరించినట్లు సిపి తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా తొగుట బతుకమ్మకుంట గ్రామపరిధిలో వాహనాలను ఏసిపి గజ్వేల్,తొగుట సిఐ, సిసిఎస్ సిఐ అంజయ్య, ఎస్ఐలురవికాంత్ రావు, అరుణ్‌కుమార్, మానసలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వాహనాల తనిఖీలో నిందితులు బత్తుల గురుస్వామి, బత్తుల సాయిరామ్, ఆలకుంట లక్ష్మ ణ్ రావు,ఆలకుంట శేఖర్, బత్తుల శ్రీనివాస్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బ్యాటరీ,డిజిల్ కొనుగోలుచేసిన బండారు శ్రీనివాస్. పుట్ట ఆంజనేయులు, శీలసాగరం రామచంద్రం, నూనే మహేందర్, మహమ్మద్ అజీమ్,జోగు యాదిలకు విక్రయించినట్లు తెలిపారు. 6.65.117 లక్షల 28 బ్యాటరీలు. 4899 లీటర్ల డిజిల్, 3.01లక్షల నగదు, 18 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నటుతెలిపారు. అలాగే దొంగతనాలకు వినియోగించిన టాటా ఇండికా కారు, త్రీవీలర్ ఆటో, టాటాఏసీ ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా బత్తిని సురేందర్ గౌడ్



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రంలోని గౌడ సంఘం ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో గౌడ సంఘం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా బత్తిని సురేందర్ గౌడ్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సతీష్, గౌరవ అధ్యక్షులుగా పోచయ్య, ఉపాధ్యక్షులుగా మహేందర్, సహాయ కార్యదర్శిగా అశోక్‌లను ఎన్నుకున్నారు. అనంతరం సురేందర్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన గౌడ సంఘం జిల్లా, మండల నాయకులకు ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్, యాదగిరి, రమేష్, రామరాజు, మల్లేశం, మల్లయ్య, భీమయ్య, భాస్కర్, రాజు, సాయిలు, రమేష్, రాజు, లింగం, మల్లయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు



**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** మండలంలోని ఓబులాపురం గ్రామంలో సోమవారం అనారోగ్యంతో అంగడి పోచమ్మ మృతిచెందగా పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మాజీ సర్పంచ్ గార్లపాటి నీరజరెడ్డి ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి, మాజీ ఉప సర్పంచ్‌లు, మాజీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, యూత్ సభ్యులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఐటీయూ సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను హరిస్తుందన్నారు. ఈ నెల 7న జిల్లా కేంద్రంలో నిర్వహించే సీఐటీయూ జిల్లా మహాసభలను కార్మికులందరు హాజరై విజయవంతం చేయాలన్నారు. నాయకులు కుమార్, పరుశరాములు, ఉప్పలయ్య, కరీం, యాదగిరి, సమ్మయ్య, సారయ్య, సందీప్, పుల్లయ్య, అబ్బాస్, రాజు, సోమయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల వర్ధంతి సభ

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సాయిలు



**ప్రజాపక్షం/తొర్రూరు :** అమరవీరుల వర్ధంతి సభలను విజయవంతం చేయాలనిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు. డివిజన్ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరుతూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాటోతు బిక్షం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సాయిలు మాట్లాడుతూ ఈ నెల 9వరకు దేశవ్యాప్తంగా అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీడిత ప్రజల విముక్తి కోసం, సమాజ మార్పు కోసం పోరాడి అమరులైన వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం జరిగిన భారత విప్లవోద్యమంలో అనేక మంది అగ్రశ్రేణి నాయకులు ఎందరో అమరవీరులు తమ రక్తాన్ని దారపోశారని అన్నారు. వారు చూపిన బాటలో, వారు అందించిన ఎర్రజెండాను సమున్నతంగా ఎత్తిపట్టి దోపిడి, పీడనలు లేని సమ సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు మడిపెద్ది మహేశ్, కుర్ర వెంకటేశ్వర్లు, మాలోతు సాయన్న, జెరిపోతుల రవి, ధరావత్ రాజు, దుండి ఉప్పలయ్య, బోనగిరి కాశి, బి.వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ పై ఆర్‌టిఓకు ఫిర్యాదు

## చర్యలు తీసుకోవాలని ఎఐఎస్‌ఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ఆర్‌టిఓకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శ్రీ చైతన్య స్కూల్ వ్యాన్ లో సెట్టింగ్ కెపాసిటీకి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆ పాఠశాల స్కూల్ వ్యాన్లకు సంబంధించి కేవలం ఒకే క్లీనర్ తో నడిపిస్తున్నారని, మిగతా స్కూల్ వ్యాన్లకు క్లీనర్లు లేరని తెలిపారు. స్కూల్ వ్యాన్ లో తప్పనిసరిగా ఉండవలసిన ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్ పూర్తిగా లేవు అన్నారు. విద్యార్థుల వద్ద వ్యాన్ ఫీజుల పేరు మీద వేలాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నప్పటికీ సిట్టింగ్ కెపాసిటీ మించి విద్యార్థులను వ్యాన్ లో ఎక్కువమందిని తరలిస్తూ విద్యార్థులను నిలబెడుతున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమడుతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నడిపిస్తున్న స్కూల్ వ్యాన్లను తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, దేవేందర్, కర్ణాకర్, రమేష్ పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** వర్షాలకు పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నా రు. మండలంలోని పోచన్నపేట గ్రామంలో గద్దకు మారస్వామి అనే రైతుకు సంబంధించిన పంట పొ లాన్ని మహేశ్వర్‌రెడ్డి సోమవారం సందర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండిం చినటువంటి పంట చేతికి వచ్చిన తర్వాత మొంథాతు పాన్‌కి పూర్తిగా నేలమట్టం అయిందన్నారు. ఐదు లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం చెబుతుందని కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం న ష్టపరిహారం ఎప్పటిలోగా ఇస్తారో ప్రభుత్వం ఇంకా ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటన్నారు. నాయకులు రమేష్, లక్ష్మి నర్సయ్య, జగన్మోహన్‌రెడ్డి, మహేష్, ఉమారాణి, రమేష్, శ్రీనివాస్, బీరప్ప, రాజు, సోమిరెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకన్న, శశిధర్‌రెడ్డి, నాగేష్,సాంబయ్య పాల్గొన్నారు.

# రైతులకు ఆయిల్ పామ్‌పై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని ఉద్దేశంతో మండలంలోని నాలుగు సెక్టార్ల రైతు వేదికలలో ఉద్యాన శాఖ కేఎన్ బయోసైన్సెస్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలకు అవగాహన సదస్సు నిర్వహించారు పామ్ ఆయిల్ మొక్క సాగు విధానం నీటి ఫర్టిలైజర్ యాజమాన్యం చీడపీడలు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ తదితర వివరాల గూర్చి ఉద్యాన శాఖ అధికారి లావణ్య ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు క్లుప్తంగా రైతులకు వివరించారు. మరిన్ని వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణిచేశారు. లావణ్య మాట్లాడుతూ ప్రతీ ధాన్యం కొనుగోలు సెంటర్ ఇంచార్జ్ తప్పనిసరిగా 20ఎకరాలు చేపించాలని అందుకు సంబంధించిన రైతు పొలం పట్టా, వన్ బీ, ఆధార్, బ్యాంక్ పాస్ బుక్, పాస్ ఫోటో (డాక్యుమెంట్స్) డిడి అమౌంట్ ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి అందజేయాలని చూచించారు. మంగపేట రైతువేదికలో ఫీల్డ్ ఆఫీసర్ సాంబశివరావు మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రైతులతోపాటు మిగతా వారికి సైతం అవగాహన కల్పి ంచి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. పామ్ అయిల్ వేసే ఆ పొలానికి నీరు రోడ్డు పట్టా తప్పనిసరిగా ఉండేలా చుడాలన్నారు. మండలంలోని మంగపేట తిమ్మంపేట రాజుపేట కత్తిగూడెం రైతువేదికలలో అవగాహన సదస్సుకి సంబంధిత క్లస్టర్ ఏఈఓలు ఎఫ్పి ఓ జిసిసి, ఐకెపి మ్యాక్స్ పిఎసిఎస్ సెంటర్ ఇన్‌చార్జి లతోపాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# గ్రామీణ స్థాయిలో ఆర్థిక విద్యను బలపరచాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామీణ స్థాయి ఆర్థిక విద్యను బలపరిచి ఆర్థిక అంతర్భికరణ కార్యక్రమాలను విస్తరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆర్థిక అవగాహన కేంద్రాల కౌన్సిలర్ల కోసం రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్ హాజరై మాట్లాడుతూ ఆర్థిక అవగాహన ప్రాధాన్యతను అలాగే భారత ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాధాన్యంగా తీసుకుంటున్న ఆర్థిక అంతర్భికరణ లక్ష్యసాధనలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం ఎస్‌వివిఎస్‌ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మల్టిపుల్ కౌన్సిల్ పిఆర్‌ఒగా కన్నా పరుశరాములు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** లయన్స్ జిల్లాల కూటమి 320 మల్టిపుల్ కౌన్సిల్ పీఆర్‌వోగా పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరుశరాములు నియమితులయ్యారు. ఈ మేరకు కౌన్సిల్ చైర్మన్ లయన్ టి రాజేంద్ర ప్రసాద్ కన్నాకు పీఆర్‌వోగా మల్టిపుల్ జిలాల చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా లయన్ కన్నా పరుశరాములుకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# పరిమితికి మించి మనుషులను రవాణా చేయకూడదు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఆటో రిక్షాలలో పరిమితికి మించి మనుషులను రవాణా చేయకూడదని, గూడ్స్ వెహికల్స్‌లలో మనుషలను రవాణా చేయకూడదని రవాణా శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. లారీలు, టిప్పర్లలో లోడు రవాణా చేస్తున్నపుడు లోడ్ యొక్క పై భాగంలో టార్పాలిన్ కవర్ లేదా ఏదైనా దళసరి బట్టతో కప్పి ఉంచాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే జరిమాన విధించడంతోపాటు వాహనాలను సీజ్ చేసి కోర్టుకు పంపించడం జరుగుతుందన్నారు.

# మంగపేట విద్యుత్ సబ్ స్టేషన్ అంతరాయం

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో మంగపేట విద్యుత్ ఉప కేంద్రం లో మంగళవారం మంగపేట కోమటిపల్లి బోర్ నర్సాపూర్ బుచ్చంపేట ఫీడర్లకు కొత్త ఎబి స్విచ్ లు పెట్టుటకు మంగపేట కోమటిపల్లి ఫీడర్లకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు బోర్ నర్సాపూర్ బుచ్చంపేట ఫీడర్లకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. కావున మండల రైతులు విద్యుత్ వినియోగదారులు ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ తరుపున కోరుచున్నాము అని మండల ఏఈ మీడియా ప్రకటనలో తెలిపారు.

# 7న జనగామలో సిఐటియు జిల్లా 4వ మహాసభలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఈనెల 7న జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో జరిగే సిఐటియు జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పిలుపునిచ్చారు. సోమవారం నర్మెట, తరిగొప్పుల పట్టణంలో ఆర్పీల సమావేశంలో జిల్లా మహాసభల కరపత్రాలను కార్మికులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక హక్కులను సజీవ సమాధి చేసిందన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు అంజయ్య, రాజారాం, రవీందర్, వాసవి, బుచ్చయ్య, నర్సయ్య, రవి, మల్లేశం, రాజు, వెంకటయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్‌లో ఉప వర్గీకరణ సబ్ క్యాటగిరేషన్ చేయాలి

### తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన మండల బిసి జెఎసి నాయకులు




**ప్రజాపక్షం/టేకుమట్ల :**42 శాతం రిజర్వేషన్ సాధన సమితి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలో బీసీ జేఏసీ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తాహసిల్దార్ కు 42 విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లు 9వ షెడ్యూల్లో చేర్పు కామారెడ్డి డిక్లరేషన్ అమలు గురించి వినతి పత్రం అందజేశారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు పసురుగొండ మహేందర్, బీసీ జేఏసీ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, 42 బీసీ రిజర్వేషన్ సాధన సమితి తరఫున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపడుతున్నామని మీడియా మిత్రులు ప్రజలకు తెలియజేయాలని వారు అన్నారు. ముఖ్యంగా బీసీ డిమాండ్స్ రాష్ట్రంలోని పిల్ నెంబర్ 3 4 ద్వారా మార్చి 2025లో విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలి ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తున్నాం. రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. 42 రిజర్వేషన్ లో ఉప వర్గీకరణ సబ్ క్యాటగిరేషన్ చేయాలి అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి. కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలో కేటాయించిన 9200 కోట్లలో కేవలం 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలాగే ఉన్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం మొత్తం 40 వేల కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలి. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు మరియు సలహా మండల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఇది సామాజిక న్యాయం సమాన అవకాశాలు తగు ప్రాతినిధ్యం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నాం. ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని వినమ్రంగ కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మామిండ్ల ఎల్ల స్వామి, విశ్వకర్మ యువజన నాయకులు ఆకోజు దేవేందర్, సీనియర్ నాయకులు బందెల శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ అధ్యక్షులు మేడిపల్లి నరేష్, మాజీ సర్పంచ్ పద్మశాలి నాయకులు రాజేందర్, పద్మశాలి మండల నాయకులు బండి రాజేంద్రప్రసాద్, బేడ బుడిగజంగా నాయకులు తూర్పాటి రాజు సమ్మయ్య శంకర్, మైనారిటీ మండల నాయకులు ఎండి కాజా పాషా, బొడ్డు సదానందం నిమ్మల స్వామి, టిఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలకటి రాజయ్య, మండల అధ్యక్షులు రేణిగుంట్ల రాము, డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు, ఎస్సీ నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నా రు.

## విద్యార్థులకు షూస్ పంపిణీ

### లేకుండా నడిచే పాఠశాల
### పిల్లలను చూసి చలించిన ఇన్‌స్పెక్టర్



**ప్రజాపక్షం /మరిపెడ:** పోలీస్ లు లాఠీలకు పని చెప్తూ దోషుల పట్ల కఠినంగా ఉండటమే కాదు..పేదరికాన్ని చూసి చలించే హృదయాన్ని కలిగి ఉంటారని నిరూపించారు మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్. సోమవారం మరిపెడ మండలం సీతారాం పురం పాఠశాలలో చదివే విద్యార్థులు రోజూ షూస్,చెప్పులు లేకుండా కాళీ నడకతో పాఠశాలకు వెళ్తున్నారని సమాచారం అందుకున్న మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ వెంటనే పాఠశాలకు వెళ్లారు. పేదరికంలో ఉన్న పిల్లలను చూసి చలించిన సీఐ 130 మంది విద్యార్థులకు షూస్ తెప్పించి ఇచ్చి పిల్లల కళ్లలో ఆనందం చూశారు. పాఠశాలకు చేరుకొని పిల్లల పరిస్థితిని విని షూస్ వితరణ చేసిన సీఐ కి ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు..

## చిరస్మరణీయుడు మాచర్ల రమణయ్య



**ప్రజాపక్షం/టేకుమట్ల :**చేనేత పారిశ్రామిక సహకార సంఘం వ్యవస్థాపకులు మాజీ అధ్యక్షులు మాచర్ల రమణయ్య చిరస్మరణీయుడు అని వర్తక సంఘం సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన చిత్ర పటానికి వారు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత కార్మికులకు అనునిత్యం అండదండగా ఉంటూ వారి కష్ట సుఖాల్లో పలుపంచుకున్న గొప్ప వ్యక్తి రమణయ్య అని అన్నారు. ఆయన అనారోగ్యం తో మృతి చెందటం బాధకరం అని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆకుటుంబానికి మనోధైర్యం కల్పించి 11500/ రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొలాల సరోత్తం రెడ్డి, ఎంపీటీసీ ఆది సునీత రఘు, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, బొల్లు సరోత్తం రెడ్డి, బందెల నరేష్, ఎలవేని రాజేందర్, బొడ్డు సదానందం, రేణుకుంట్ల శ్రీధర్, నిమ్మల దేవేందర్, చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మాచర్ల మహేందర్, దూడం రాములు, మాజీ వార్డ్ సభ్యులు అంబాల పైడి, పెంట రంజిత్, మాచర్ల రాజేందర్, మాచర్ల మహేష్, అంబాల రమేష్, మాచర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో హోమియో వైద్య శిబిరం




**ప్రజాపక్షం /మహబూబాబాద్:** మహబూ బాబాద్ మార్వాడి భవన్‌లో ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో హోమియో వైద్య శిభిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ దుష్ఫలితాలు లేని హోమియో మందులను ప్రజలు ఆదరించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ వర్గాల ప్రజల ఆరోగ్యాల పైన దృష్టి కేంద్రీకరించి అనేక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా వైద్య సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. ఈ శిబిరంలో జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ పి కిరణ్ కుమార్ , వైద్యులు శ్రీకాంత్ శ్రీ మాధవి క్యాంప్ ఇంచార్జ్ రామకృష్ణ చైతన్య, మమత, ప్రీతి, శ్రేయ, వంశీ, డిపిఎం శ్రవణ్ ,సిబ్బంది మేరీ దీవన పద్మ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి పొన్నం అనూప్



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇళ్లలో గృహప్రవేశం జరిగింది. గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొన్నం అనూప్ గౌడ్ రావడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సింగవేన మానస మాట్లాడుతూ తనకు ఇందిరమ్మ ఇల్లు రావడం సంతోషంగా ఉందని, తన సొంత ఇంటి కళ నెరవేరినందుకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులకు గ్రామ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ బచ్చు బాపురావు, దాట్ల ప్రవీణ్, మొలుగురి భాస్కర్, కుర్ర చంద్ర ప్రకాష్, పోలాటి తిరుమల్ రావు, భాష బోయిన సంతోష్, ఉట్కూరి ప్రణీత్ గౌడ్, పెంకచికల్ పేట్, జగన్నాధపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు, ముప్పు శ్రీనివాస్, ముష్కె, శ్రీనివాస్, శేఖర్ గౌడ్, రఘురాం గౌడ్, రాంభూపాల్ రెడ్డి, చల్లూరి వేణు, ఇరువాల సాంబయ్య, పుల్లింటి, సంపత్, గడలా అజయ్ పాల్గొన్నారు.

# నేటి నుంచి బుగులోని వెంకటేశ్వరుడి జాతర

**ప్రజాపక్షం/రేగొండ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు లో ప్రతి ఏటా కార్తీక మాసం లో జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర నేటి (మంగళవారం) నుండి జరగబోతుంది ఆ ఏడు కొండల వాన్ని దర్శించ్చుకునెందుకు గాను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాం లోని తిరుమల తిరుపతి కి తరలి వెళ్లేవారు ఇప్పుడు ఆ కష్టం లేకుండా మన ఉమ్మడి వరంగల్ జిల్లా కు అందుబాటులో ఆపదమోక్కులవాడు గా తిరుమలగిరి గుట్ట మీద వెలిశాడు ఈ జాతర 4 వ తేదీన మొదలు కొని 8 వ తేదీ వరకు కొనసాగుతుంది. ఏడుకొట్ల రూపాయల నిధులతో జాతర పనుల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ రమణ రెడ్డి తెలిపారు. స్వామి వారి దర్శనం కోసం వెళ్లేందుకు గాను మెట్ల వేడెల్పు, స్వామి వారి కళ్యాణం కోసం మండపం నిర్మాణం, భక్తుల స్నానాలా కోసం గుండం ఏర్పాటు, భక్తుల సౌకర్యార్థం కోసం మరుగుదొడ్లు నిర్మాణం, లైటింగ్, సిసి రోడ్ల నిర్మాణం ఈ ఏర్పాట్లు అన్ని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ చేయడం జరిగిందనీ ఆలయ చైర్మన్ గంగుల రమణ రెడ్డి తెలిపారు.

### భక్తుల సౌకర్యాల కోసం ఏర్పాట్లు పూర్తి

#### ఆలయ ఇఒ బిళ్ల శ్రీనివాస్




ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవ తో జాతర ఏర్పాట్లును చేస్తున్నామని నేడు సాయంత్రం జరగబోయే స్వామి వారి కళ్యాణం కు హాజరు కానున్నట్లు ఈఓ తెలిపారు.

#### అర్చకులు ఫోటో ఈ సారి భక్తుల రద్దీ

#### ఎక్కువే ఆలయ అర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్లు



ఈ ఏడాది స్వామి వారి జాతర అంగరంగ వైభవం గా జరుగబోతుంది అని జోష్యం చెప్పారు. ఎందుకంటే ఈ సారి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని ముఖ్యం గా స్వామి వారి సన్నిధికి చేరుకునే భక్తుల కోసం మెట్ల వేడెల్పు కార్యక్రమం చాలా గొప్పదని అన్నారు.



## కబడ్డీలో స్టేట్ లెవల్‌కు ఎంపికైన విద్యార్థులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** కబడ్డీలో విద్యార్థులు స్టేట్ లెవల్‌కు ఎంపికైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని కడవెండి సెంట్ జాన్ బిట్టో హైస్కూల్లో చదువుతున్నటువంటి అంగోత్ రాజేందర్, అజ్మీర కార్తీక్‌లు ఎస్‌జీఎఫ్ స్టేట్ కబడ్డి అండ్ 17 కేటగిరిలో ఎంపిక కావడం జరిగిందని స్కూల్ కరెస్పాండెంట్ ఫాదర్ ఆంథోని స్వామి, ఎస్‌వీడీ, పీడీ పి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించడం జరిగింది.